94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

మహిళా రాజకీయ సాధికారదిన శుభాకాంక్షలు
– లోక్ తాంత్రిక్ పొలిటికల్ పార్టీ

రాజధాని వార్తలు

Voice of Voiceless

మీరు తప్పకుండా.. తల్లిదండ్రులవుతారు
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందించిన నర్సైనవుల్ డాక్టర్
Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI B.A.M.S
ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వైద్యులు
Ph : 90329 90138,93939 90138
e mail:dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
opposite balaji temple, Seethammadhara, Visakhapatnam

అమరావతి సంపుటి : 3 సంచిక 31, పేజీలు 4 వేల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 23- ఆదివారం 29 ఏప్రిల్, 2018

పేరాలు2లో...

ఖజానా నిండుకుంది

పేరాలు3లో...

కామన్‌వెల్త్‌లో బంగారు చాను

పేరాలు4లో...

ఈ దేశం ఎటుపోతోంది ?

పేరాలు4లో...

కామన్‌వెల్త్ కథాకమీషు

బాలకృష్ణపై బీజేపీ నేతల ఫైర్ ..

- దిష్టిబొమ్మల దహనం
- గవర్నర్‌కు ఫిర్యాదు
- ఉండాల్సింది అసెంబ్లీలో కాదు..

నెల్లూరు/ విజయవాడ/తిరుపతి /విశాఖ : నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు భగ్గుమన్నారు. ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసనలు చేపట్టారు. బీజేపీకి పోటీగా టీడీపీ నేతలు ఆందోళనలు చేపట్టారు. బీజేపీ కార్యకర్తలు గాంధీబొమ్మ సెంటర్ వద్ద బాలయ్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే ప్రధాని మోదీ దిష్టిబొమ్మను టీడీపీ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం దాడులు చేసుకున్నారు. పలువురికి గాయాలు అయ్యాయి. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన నెల్లూరు జిల్లా వాసులను ఆశ్చర్యానికి గురిచేసింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు దీక్షలో ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మాజీ మంత్రి, బీజేపీ నేత మాణిక్యాలరావు తప్పుబట్టారు. గతంలోనూ బాలకృష్ణ అదుపుతప్పి మాట్లాడారని గుర్తుచేశారు. బాలకృష్ణ ప్రధానిని విమర్శిస్తుంటే సీఎం ముసిముసి నవ్వులు నవ్వారని విమర్శించారు. చంద్రబాబు ఒకరోజు దీక్ష వల్ల ఏపీలో పాలన స్తంభించిపోయిందని అన్నారు. చంద్రబాబు అట్టహాసంగా దీక్ష చేశారని, దీక్ష వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా రాష్ట్ర ఖజానాకు రూ. 200 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. టీడీపీని వ్యతిరేకించే వ్యక్తులను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. పవన్ కల్యాణ్ తాజాగా చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నా దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం దగ్గర సరైన కార్యాచరణ లేదని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేశారు. బాలకృష్ణ పెద్ద తాగుబోతు అని, బాలకృష్ణ ఉండవలసింది అసెంబ్లీలో కాదు ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. బాలకృష్ణపై తిరుపతి అర్బన్ ఎస్పీకి ఆయన ఫిర్యాదు చేశారు. బాలకృష్ణపై భాజపా నేతలు రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు ఫిర్యాదు చేశారు. విశాఖకు వచ్చిన గవర్నర్‌ను భాజపా నేతలు విష్ణుకుమార్ రాజు, మాధవ్ శనివారం ఉదయం ప్రభుత్వ అతిథి గృహంలో కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న విజయవాడలో నిర్వహించిన 'ధర్మ పోరాట దీక్ష'లో బాలకృష్ణ ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు ఫిర్యాదులో పేర్కొంటూ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

కన్నీళ్లు పెట్టిస్తున్న ఆసిఫా పోస్టుమార్టం నివేదిక...

న్యూఢిల్లీ: కథువా కేసులో ఎనిమిదేళ్ల బాధితురాలి పోస్టుమార్టం నివేదిక కన్నీళ్లు పెట్టించేలా ఉంది. మైనర్ బాలికను మానవ మృగాలు ఎంత కర్కశంగా హింసించారో ఆమె మృతదేహంపై గాయాలు చూస్తే తెలుస్తుంది. బాధిత బాలిక జననాంగం వద్ద బలంగా చీలిన గాయాలున్నాయనీ... జననాంగం ఛిద్రమై తీవ్ర రక్త స్రావం జరిగిందని పోస్టు మార్టం నివేదిక వెల్లడించింది. ఉదరభాగం చుట్టూ నీలిరంగులోకి మారడంతో పాటు.. తొడలు, ముంజేతులపై రక్కిన గుర్తులున్నాయని తెలిపింది. కుడివైపు చెవి వెనుక బలమైన గాయం ఉందనీ.. నాలుక బయటికి వచ్చి కనిపిస్తోందని పోస్టుమార్టంలో పేర్కొన్నారు.కాగా ఇంకా ఏయే విషయాలు గుర్తించారో మరిన్ని వివరాలు ఇవ్వాలంటూ జమ్మూ కాశ్మీర్ పోలీసులు మెడికల్ బోర్డుకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఇతర విషయాలతో పాటు... బాధితురాలి నడుము కింది భాగమంతా బలమైన గాయాలున్నాయని, లైంగిక దాడి వల్లే ఇలా జరిగిందంటూ మెడికల్ బోర్డు నిర్ధారించి నివేదికను ముగించింది.

సినీ హీరో రాజ్‌తరుణ్ తండ్రికి జైలు శిక్ష

బ్యాంకు మోసం కేసులో కోర్టు తీర్పు వెల్లడి

విశాఖపట్నం : సినీహీరో రాజ్‌తరుణ్ తండ్రి నిడమర్తి బసవరాజుకు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ శుక్రవారం కోర్టు తీర్పునిచ్చింది. విశాఖపట్నంలోని వేపగుంట ప్రాంతానికి చెందిన బసవరాజు (53) సింహాచలం స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో 2013లో స్పెషల్ అసిస్టెంట్ క్యాషియర్‌గా విధులు నిర్వహించేవారు. అప్పట్లోనే తన భార్య రాజ్యలక్ష్మితో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ఎం.ఎస్.ఎన్.రాజు, ఎన్.సన్యాసిరాజు, కె.సాంబమూర్తి, ఎన్.వెంకట్రావు పేర్ల మీద నకిలీ బంగారాన్ని బ్యాంకులో కుదువ(తాకట్టు)పెట్టి రూ.9.85 లక్షల రుణాన్ని తీసుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు బ్యాంకు అధికారులు ఆడిట్ తనిఖీలు చేశారు. నకిలీ బంగారు వస్తువులు బయటపడడంతో బ్యాంకు మేనేజర్ గరికిపాటి సుబ్రహ్మణ్యం గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ ఈదుల నరసింహారావు కేసు నమోదు చేసి కోర్టుకు నివేదిక అందజేశారు. విచారణ అనంతరం శుక్రవారం విశాఖపట్నం రెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సన్నీపర్విన్ సుల్తానాబేగం తీర్పును వెల్లడించారు. నిందితుడు బసవరాజుకు మూడేళ్ల జైలు, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

క్రికెట్ బెట్టింగులతో

యువత చిత్తు

పల్లెలకు పాకిన బెట్టింగ్‌లు

రాజధాని వార్తలు పెళ్లకూరు : గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. గతంలో పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ సంస్కృతి పల్లెలకు సైతం పాకింది. యువతను లక్ష్యంగా చేసుకున్న బుకీలు బెట్టింగులు నిర్వహిస్తున్నారు. నగదు సంపాదించవచ్చనే ఆశతో యువత బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకుని గాడి తప్పుతున్నారు. నగదు కోసం చోరీలకు సైతం పాల్పడుతూ తల్లిదండ్రులకు తలవంపులు తెస్తున్నారు.

బెట్టింగ్‌ల నిర్వహణ ఇలా..

ప్రస్తుతం ఐపీఎల్ టీ 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. రాత్రి వేళ మ్యాచ్‌లు జరిగే సమయంలో యువత టీవీల ముందు కూర్చుని బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఓవర్‌లో బ్యాట్స్‌మెన్ సిక్స్, ఫోర్లు కొడతాడా..అవుటవుతాడా, సెంచరీ చేస్తాడా.. బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు..మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తారు..తదితర అంశాలపై వేల రూపాయల బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. నగదు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్‌ల ఉచ్చులో చిక్కుకుని అప్పుల పాలై అవి తీర్చడానికి చోరీలకు సైతం పాల్పడుతున్నట్లు సమాచారం.

దారితప్పుతున్న యువత

పెళ్లకూరు మండలంలో శిరసనంబేడు, రాజుపాళెం గ్రామాల్లో సుమారు నాలుగు వందలకుపైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వ్యవసాయం, మూగజీవాల పోషణపై ఎక్కువ మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఎప్పుడు ప్రశాంతంగా ఉండే ఈ పల్లెల్లో బెట్టింగులు నిర్వహించడంతో నగదు కోసం చోరీలకు పాల్పడుతున్నారు. పెద్దలకు తెలియకుండా మూగజీవాలను విక్రయించి తద్వారా వచ్చే సొమ్ముతో బెట్టింగులు కాస్తున్నారు. బిడ్డలు ఉన్నత చదువులు చదువుతారని రోజంతా కాయకష్టం చేసి కూడబెట్టిన డబ్బులు పాడుచేయడంతో తల్లిదండ్రులు వేదన చెందుతున్నారు.

ఏపీ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షుడిగా

సుబ్బరాజు ఎన్నిక

ఉపాధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి

రాజధాని ప్రతినిధి అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు తిరుచానూరు కె.ఎస్ ఆర్ కల్యాణ మండపంలో జరిగాయి. ఎన్నికల్లో అడ్డాల సుబ్బరాజు వారి ప్యానల్ 17 ఓట్ల మెజారిజీ తో విజయ డంకా మోగించింది. ఫలితాలు వెలువడగానే అడ్డాల సుబ్బరాజు వారి వర్గం సంబరాలు

- మిగతా 2 లో

సెప్టెంబరు 6 నుంచి 9వరకు

జాతీయ పర్యాటక నిర్వాహకుల సమ్మేళనం

- ఐ.ఎ.టి.ఓ. సహకారంతో విశాఖలో నిర్వహణ
- దేశ, విదేశీ పర్యాటకుల వెల్లువ
- ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ

3లో

బ్యాంకు సమస్యలకు ప్రైవేటీకరణ పరిష్కారం కాదు

సెబీ మాజీ చైర్మన్ ఎం దామోదరన్

రాజధాని వార్తలు పుణే: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో (పీఎస్‌బీ) ప్రస్తుతం నెలకొన్న సమస్యలకు ఢిల్లీ రాజకీయ నేతలే కారణమని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మాజీ చైర్మన్ ఎం దామోదరన్ వ్యాఖ్యానించారు. ఈ సంక్షోభాన్ని చక్కదిద్దేందుకు పీఎస్‌బీలను ప్రైవేటీకరించడమనేది సరైన పరిష్కార మార్గం కానే కాదన్నారు. ఆర్‌బీఐ నిర్వహణలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా విద్యార్థులకు ఆయన ఈ విషయాలు చెప్పారు. 'అనేక సంవత్సరాలుగా

- మిగతా 2 లో

సెలవులోచ్...

వేసవి అంటే పిల్లలకి మాత్రం భలే ఇష్టం. కారణం సెలవులు, ఎంచక్కా నెలన్నర బడికెళ్ళక్కర్లేదు. ఊళ్ళు తిరగవచ్చు, యాత్రలకు వెళ్ళవచ్చు, ఇష్టమొచ్చినంతసేపు ఆడుకోవచ్చు, పాడుకోవచ్చు, కొత్త స్నేహితులను సంపాదించుకోవచ్చు. నచ్చిన పని చేయడానికి కావలసినంత సమయం దొరుకుతుంది. ఏడాది పొడుగునా చదువు రొదతో విసిగిపోయిన పిల్లలకు రెండు నెలల వేసవి సెలవులు నిజంగా ఆటవిడుపే. సెలవులు కాబట్టే పిల్లలకు వేసవి అంటే అంత ఇష్టం. సెలవులోచ్... అంటూ ఎగిరిగంతేసే పిల్లల మోములో ఎంత ఆనందం కనిపిస్తుందో ఒక్కసారి చూడండి. వారితోపాటు ఆనందాన్ని పెద్దలూ పంచుకోండి. అప్పుడు ఈ సెలవులు ఆత్మీయానుబంధాలు పదిలపరిచే సెలవులు అవుతాయి. అయితే వీటిని సద్వినియోగం చేసుకుంటే వినోదంతో పాటు విజ్ఞానాన్నీ అందుకోవచ్చు, ప్రతిభనూ పెంచుకోవచ్చుననే విషయాన్నీ పిల్లలకూ తెలియజేయండి. వారితోపాటు మీరూ కొత్త విషయాలు నేర్చుకోండి. మనస్సున నింపుకునే కొత్త ఉత్సాహంతో మండుటెండల వేసవిని చల్లగా మార్చేసుకోండి.

వేసవి అంటే....మామిడి, పుచ్చ, కర్బూజ.... వేసవి అంటే... మల్లెల మకరందం...తాటి ముంజల జిహ్వాచాపల్యం... వేసవి అంటే... నూలు దుస్తులు, నిమ్మకాయ సబ్బులు, టాల్కమ్ పౌడర్లు,.... విసనకర్రలు, కూలర్లు... వేసవి అంటే....ఐస్‌లు, కుల్ఫీలు.... ఐస్‌క్రీమ్‌లు... మిల్క్‌షేక్‌లు... వేసవి అంటే... మజ్జిగ, జ్యూస్, సుగంధి, లస్సీ.... వేసవి అంటే క్యారమ్స్, చెస్, అష్టాచమ్మా, చింతపిక్కలాట... వేసవి అంటే ఊరి చివర చెరువుల్లో ఈత... వేసవి అంటే అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల దగ్గర బోలెడన్ని కబుర్లు, కథలు.... వేసవి అంటే.... మొత్తంగా ఆటల తుళ్లింత ...మనస్సున కేరింత...

వేసవికాలంలో ప్రకృతి చాలా అందంగా ఉంటుంది.అందుకే వేసవి నిజంగా ఓ అద్భుతం అంటారు కవులు. తనలో రచనా వ్యాసాంగాన్ని ప్రేరేపించింది. వేసవేనని ప్రఖ్యాత రచయిత రాబర్ట్ లూయిస్ స్టీఫెన్ సన్ ప్రకటించారు. ఎత్తైన కొండలు, వాటిని నడుము నుంచి కనిపించే నీలాకాశాన్ని చూస్తుంటే ఆలోచనలు ముప్పిరిగొంటాయని, వాటిని చుడుతున్న గాలి తనలో కొత్త కళను నిద్రలేపిందని చెబుతారాయన. కళాకారులకు, పెయింటింగ్‌లు వేసేవారికి

- మిగతా 3 లో

రాజధాని వార్తలు కథనం

విశ్వసనీయత కోల్పోతున్న తీర్పులు

ఇటీవల కాలంలో వెల్లడవుతున్న తీర్పులు న్యాయవ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. మక్కామసీదు పేలుళ్ల కేసులో నిందితులంతా నిర్దోషులుగా విడుదల అవుతుంటే నేరాలు ఎవరు చేసినట్టో సామాన్యులకు అర్థం కావడం లేదు. తీర్పు వెలువరించిన వెంటనే జడ్జి రాజేందర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయడం తీర్పులు వెనుక రాజకీయ బెదిరింపులున్నాయన్న అనుమానాలకు బలం చేకూర్చుతున్నాయి. దీనికి తోడు నరోదా నరమేథం కేసులో మాయా కొద్నానీ నిర్దోశిగా కోర్టులు ప్రకటించడంతో స్వతంత్ర్య వ్యవస్థలపై రాజకీయ జోక్యం ఎంతగా ఉందో అర్థమవుతోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి బలహీన, మైనార్టీ వర్గాలను, ప్రశ్నించేవారిని, హేతువాదులను హతమారుస్తూ, మతోన్మాదంతో మారణకాండ జరిపిన వారందరినీ నిర్దోషులుగా తీర్పులు వెలువరింపచేసి బయటకు తెప్పించడం శాంతి భద్రతలకు విఘాతం. అనుమానాస్పదంగా మృతి చెందిన జస్టిస్ లోయ కేసుకూడా అత్యున్నత న్యాయస్థానం సహజ మృతిగా పేర్కొంటూ, దీనిపై ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయనవసరం లేదని పేర్కొవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. 2015లో మక్కామసీదు కేసుల విచారణకు ఎన్ఐఏ ఏబీవీపీ సభ్యుడైన ఎన్ హరినాథ్‌ను ఎన్ఐఏ నియామకం చేయడంతోనే ఈ కేసు వాదనల్లోని డొల్లతనాన్ని బయట పెడుతోంది.

2007 మే 18న హైదరాబాద్‌లోని చార్మినార్ వద్దకల మక్కామసీద్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) బాంబు పేలుడు జరిగింది ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, తర్వాత జరిగిన అల్లర్లను నిరోధించడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో మరో ఐదుగురు మృతి చెందారు. 58 మంది గాయాలపాలైయ్యారు. వీరి కుటుంబాలు ఎంతో వేదనగా 11 నుంచి దోషులకు శిక్ష పడాలని కోరుకుంటున్నారు. మొదట ఈ కేసును పోలీసులు విచారించగా, తర్వాత దాన్ని జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఏ) విచారించింది. ఇందులో 11 మందిపై కేసు దాఖలు చేయగా, అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం దేశవాసులను కలచివేసింది. ప్రధాన నిందితులైన స్వామి అసిమానంద, దేవేందర్‌గుప్తా, లోకేష్ శర్మ, భరత్ బాయి, రాజేందర్ చౌదరిలు మితవాద హిందూత్వ వాదులు. వారిపై అభియోగాలు నిరూపించడంలో ఎన్ఐఏ ఘోరంగా విఫలం చెందింది. 2006-2008 వరకు మక్కామసీదుతో సహా అన్నిచోట్ల వీరు దాడులకు ప్రణాళికలు తయారు చేశారని సీబీఐ పేర్కొంది. న్యూఢిల్లీలోని తీస్‌హజా కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట అసిమానంద తన నేరం అంగీకరిస్తూ, మక్కాతోసహా వివిధ ప్రదేశాల్లో బాంబు పేలుళ్లకు కుట్రపన్నినట్లు ఆయన స్వయంగా అంగీకరించారు. అయితే పోలీసులు ఒత్తిడి తేవడంతో తాను అలా చెప్పవలసి వచ్చిందని తెలపడంతో కేసు నిలబడలేదు.

పేలుడు జరిగిన సమయంలో దాదాపు 10 వేల మంది ప్రార్థనల్లో ఉన్నారు. మరో రెండు బాంబులు పేలాల్సి ఉండగా బాంబుల స్క్వాడ్ వాటిని నిర్వీర్యం చేసింది. మొదట ఈ పేలుళ్లకు కారణం హర్కత్-ఉల్- జీహాదీ - ఇ- ఇస్లామీ సంస్థ ఈ పేలుళ్లకు కారణమని పోలీసులు భావించారు. సీబీఐ విచారణ తర్వాత హిందూ సంస్థల నిర్వాకం అని తెలిసింది. సీబీఐ 21 మందిపై చార్జిషీటు దాఖలు చేసింది. సాక్ష్యాధారాలు లేనందున 2009లో వారిని నిర్దోషులుగా ప్రకటించారు. 2010లో సీబీఐ అభినవ్ భరత్‌తో సహా కొంతమంది ఆర్ఎస్ఎస్ ప్రచారక కార్యకర్తలు ఈ దాడి వెనుకు ఉన్నారని స్పష్టం చేశారు. 2011లో సీబీఐ నుంచి ఎన్ఐఏకు కేసు బదిలీ కావడంతో దీని స్వరూపం మారిపోయింది.

ఈ ఘటన జరిగిన సమయంలో పోలీసులు డజన్ల కొద్దీ ముస్లిం యువకులను పోలీసులు అరెస్టు చేసి విచారించింది. ఆపై వారిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఈకేసును హైకోర్టులో సవాలు చేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ డిమాండు చేస్తున్నారు. మహారాష్ట్రలో జరిగిన మాలేగావ్, సంజౌతా ఎక్స్‌ప్రెస్ అజ్మీర్ దర్గా పేలుళ్లకు మక్కామసీదులో జరిగిన పేలుళ్లకు పోలికలు ఉన్నాయి. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్ఐఏ, దర్యాప్తులు ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్‌కు అనుకూలంగా ఉన్నాయన్న బలమైన వాదం వినిపిస్తోంది. ఈ కేసులో 230 మందిని విచారించిన దర్యాప్తు సంస్థ ఒక్కరిని కూడా దోషులుగా నిరూపించకుండా కాలయాపన చేసి ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుంది. బీజేపీ విపక్షంలో ఉండగా ఉగ్రవాదులపై కాంగ్రెస్ ఉదారంగా ప్రవర్తిస్తోందని పదేపదే అరచిగోల చేయడంతో సరైన విచారణ జరగకుండానే పార్లమెంటుపై దాడి చేశారన్నకేసులో అఫ్జల్‌గురుపై 2013 ఫిబ్రవరి 9న ఉరిశిక్షను అమలు చేశారు. 1993లో ముంబై వరుస బాంబు పేలుళ్ల కేసులో యాకూబ్ మెమన్‌ను అర్ధరాత్రి ఉత్తర్వులు వెలువరించి ఆయన పుట్టిన రోజునే ఉరితీసి బీజేపీ తన అక్కసును ప్రపంచానికి తెలియచేసింది. ఏది ఏమైనా అమాయకులు నేరస్తులుగా, శిక్షలు పడాల్సిన నేరస్తులు సమాజంలో తిరగడం ప్రమాద కరమైన పరిస్థితిని కలుగ చేస్తోంది. ప్రజాస్వామ్యానికి మూడో స్థంభం అయిన న్యాయవ్యవస్థ తన పరిస్థితిని పునరుద్దరించుకొని, రాజకీయ కబంధ హస్తాలనుంచి బయటపడకపోతే దేశ ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోతారు. అదే జరిగితే న్యాయవ్యవస్థ ఉనికికే ప్రమాదం.

ఏపీ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షుడిగా సుబ్బరాజు ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

జరుపుకున్నారు. అధ్యకుడుగా అడ్డాల సుబ్బరాజు , అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జంపా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బి.ఆంధ్రజ్యోతి, ఎ.జె.ఎం.రాధాకృష్ణ, కె, మంజులవాణి జనరల్ సెక్రటరీగా శ్రీమతి ఎస్.విద్య ఆర్గనిసింగ్ సెక్రెటరీగా వి.చంద్రారెడ్డి జాయింట్ సెక్రెటరీగా డి.బాబా నూరుద్దీర్, శ్రీమతి పి.ఆర్,ఏవంజిలిన్, ఎ. శేషాచార్యులు ట్రెజరల్‌గా సిహెచ్.శ్రీరామ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా పి.ఎస్. ఆఫ్రోజ్ బాషా, శ్రీమతి వై.ముని లక్ష్మీ, కె. నాగరాజు, డి. శ్రీనివాసులు, ఆర్. వసంత లక్ష్మి, వి.వి.కె.ఎస్.కృష్ణకుమారి నియమితులయ్యారు.

బ్యాంకు సమస్యలకు ప్రైవేటీకరణ పరిష్కారం కాదు

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ (రాజకీయ నేతల) నుంచి ముంబైకి (పలు బ్యాంకుల ప్రధాన కార్యాలయాలున్న ఆర్థిక రాజధాని) వస్తున్న ఫోన్ కాల్సే ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎదుర్కొంటున్న సంక్షోభానికి మూలం. ముంబై వారు ఎటువంటి ప్రశ్నలు వేయకుండా ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాలు తు.చ. తప్పకుండా పాటిస్తూ వస్తున్నారు' అని దామోదరన్ పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను సమర్థిస్తూ.. మొండిబాకీల సమస్యను సరిదిద్దాలంటే ఆయా బ్యాంకుల ప్రైవేటీకరణ తగిన పరిష్కారమార్గం కాదు అని చెప్పారు.

నిజాయితీకి 'ప్రైవేట్' పర్యాయపదమేమీ కాదు..

ప్రభుత్వ రంగ బ్యాంకుల యాజమాన్య సంబంధమైన, విభిన్నమైన పాలనా సంబంధమైన అంశాలే వాటి సమస్యలకు కారణము ఆయన పేర్కొన్నారు. 'ప్రతిదీ ప్రైవేటీకరించాలు నేను అనుకోవడం లేదు. ఎందుకంటే.. ప్రైవేటీకరణ అనేది నిజాయితీకి, సమర్థతకు పర్యాయపదమేమీ కాదనడానికి నిదర్శనంగా ఇటీవల పలు ఉదంతాలు కుపిస్తున్నాయి' అు దామోదరన్ చెప్పారు. ప్రశ్నార్థకమైన కార్పొరేట్ గవర్నెన్స్ విధానాలతో ప్రైవేట్ దిగ్గజాలు ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకులు వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. భారతదేశం వంటి విభిన్న దేశంలో పటిష్టమైన ప్రభుత్వ రంగ సంస్థలు ఎంతో అవసరము ఆయన తెలిపారు. 'యాజమాన్య అధికారం ఉంది కదా అని తమ ఆదేశాల ప్రకారమే జరగాలనుకున్న పక్షంలో అలాంటి యాజమాన్యం వల్ల సమస్యలు తప్పవు. ప్రైవేటీకరణ చాలా గొప్పదు అనుకోవడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థల సమస్యలను విశ్లేషించి, పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఎలాంటి సమస్యలు లేని అద్భుతమైన ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అనేకం ఉన్నాయి' అని దామోదరన్ పేర్కొన్నారు.

ఖజానా నిండుకుంది

- రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపుల జాప్యం
- సిబ్బందికీ అందని వేతనాలు
- కొలిక్కిరాని సాఫ్ట్‌వేర్ సమస్యలు

రాజధాని ప్రతినిధి,అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం నగదు కొరతతో కష్టాలుపడుతోంది. పైగా సాఫ్ట్‌వేర్ సమస్యలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. దీనితో గత నెలరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేలాదికోట్ల రూపాయలు చెల్లింపులలో జాప్యం జరుగుతోంది. 22 వేల మందికి పైగా ఉన్న ప్రభుత్వం సిబ్బందికి మార్చి నెల వేతనాలు ఇంకా అందవలసిఉంది. పాత వ్యవస్థనుండి కొత్త కంప్యూటర్ వ్యవస్థకు మారడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎమ్ఎస్) కు పాత వ్యవస్థ నుండి మార్పుచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ సమస్యల కారణంగా ఈ నెల 7వ తేదీలో వేతనాలు, పెన్షన్లు చెల్లించవలసి ఉన్నప్పటికీ జప్యమయ్యాయి. కేంద్రం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ చెల్లింపుల జాప్యానికి మరో కారణంగా ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 7.9 లక్షలమంది ఉన్నట్లు అంచనా పోలవరం ప్రాజేక్టుకు రూ. 3 వేల కోట్లు కేంద్రం విడుదల చేయవలసిఉంది. అలాగే రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధి రూ, 350 కోట్లు రావలసిఉంది. ఈ కారణాలన్నింటితోనూ నగదుకొరత ఏర్పడిందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. దాదాపు రూ. 8వేలకోట్లు చెల్లింపులు వివిధ కారణాలు వల్ల ఆగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం వల్ల దాదాపు రూ. 15 వందల కోట్లు విలువైన బిల్లులు ట్రెజరీ వద్దన పెండింగ్‌లో ఉన్నాయి. చెల్లించవలసి రూ. 8 వేల కోట్లలో రాజధాని పనులకు సంబంధించి దాదాపు సగం ఉన్నాయి. ఇటీవల ప్రవేశపెట్టిన సిఎఫ్ఎమ్ఎస్ వ్యవస్థ అమలులోకి రాకపోవడం మరో సమస్య. ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో ఇప్పటికీ పనిచేయకపోవడానికి శిక్షణపొందిన సిబ్బంది తక్కువగాఉన్నారు. ఉదాహరణకు కృష్ణాజిల్లాలో రూ. 800 కోట్ల చెల్లిపులు ఆగిపోయాయి. వీటిలో 20 శాతం చెల్లింపులకోసం మొదట అనుమతించినప్పటికీ ఆ తరువాత ఆపివేయాలని పేఅండ్ ఎకౌంట్స్ కార్యాలయం కోరింది. జనవరిలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులుసైతం ఇంకా చెల్లింపులు చేయవలసిఉంది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులకు సైతం రూ. 3 కోట్లు చెల్లించవలసిఉందని అంచనా చెల్లింపులు లేకపోవడంతో కూచిపూడి నృత్యబోధకులు పనిచేయడానికి ఇష్టపడటంలేదని తెలుస్తోంది. సాఫ్‌వేర్ వ్యవస్థలో పనిచేసే సిబ్బందికి రెండురోజుల శిక్షణాకార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. దీని ద్వారా సిఎఫ్ఎమ్ఎస్‌లో ఎదురయ్యే ఇబ్బందులకు అధిమించవచ్చునని ఆర్థికశాఖ అధికారులు ఆశిస్తున్నారు.

తమ్ముళ్లను వరించిన పదవులు..

టీటీడీ బోర్డు సభ్యులుగా.. రాయపాటి, బొండా, పాట్లూరి రమేష్

రావా ప్రతినిధి, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా నర్సరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గానికి చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్స్ అధినేత పొట్లూరి రమేష్ నియమితులయ్యారు. మొత్తం 18మంది కార్యవర్గంలో కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ముగ్గురికి స్థానం లభించింది. ఎప్పటి నుంచో చైర్మన్ పదవి కోరుతున్న రాయపాటిని సభ్యునిగా నియమించారు. ఎమ్మెల్యే బొండా ఉమా విజయవాడ నుంచి టీటీడీకి ఎన్నికైన ఏకైక వ్యక్తి. బొండా ఉమా పేరు పరిశీలనలో ఉన్నట్టు ఆరు నెలల కిందటే ప్రచారంలోకి వచ్చింది. ఆ తర్వాత మంత్రివర్గంలో చోటు కల్పించనందుకు ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది జరిగాక జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో బొండాకు స్థానం కల్పించకపోవడంతో టీటీడీ బోర్డు సభ్యుడి పదవి ఇస్తారా లేదా అనే డోలాయమానం ఏర్పడింది. బొండా ఉమాకు పార్టీలో ప్రాధాన్యం తగ్గుతోందా అన్న అనుమానాలు కూడా తలెత్తాయి. వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ బొండా ఉమాకు టీటీడీ పాలకమండలిలో చోటు కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ అధినేత తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తానని చెప్పారు. తిరుపతి అంటే పవిత్రమైన ప్రాంతమని, ఆధ్యాత్మిక క్షేత్రమని అలాంటి చోట అవకాశం రావడం తన అద ృష్టమన్నారు. తిరుమల ఆలయ ప్రతిష్ట, పవిత్రతను కాపాడేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. బొండా ఉమాతో పాటు జిల్లా నుంచి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఉంగుటూరుకు చెందిన ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ అధినేత పొట్లూరి రమేష్‌కు కూడా టీటీడీ బోర్డు మెంబర్‌గా పదవి లభించింది. పొట్లూరి రమేష్ ఉంగుటూరులోనే చదువుకున్నారు. మూడున్నర దశాబ్దాల కిందట ఆయన హైదరాబాద్ వెళ్లి అక్కడ ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ సంస్థను ప్రారంభించారు. జన్మభూమిపై మమకారంతో, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పిలుపు మేరకు ఉంగుటూరు స్కూల్‌ను రూ. 2 కోట్లతో అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చారు. రాయపాటి సాంబశివరావు కూడా చైర్మన్ పదవి ఇవ్వకపోయినా సభ్యునిక ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

మోడీకి క్షమాపణ చెప్పిన బీబీసీ

ప్రత్యక్ష ప్రసారంలో దొర్లిన పొరపాటుపై విచారం

లండన్: భారత ప్రధాని మోదీకి బీబీసీ శుక్రవారం క్షమాపణ చెప్పింది. 'చోగం' సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనను మోడీగా పేర్కొంటూ వార్తలు ప్రత్యక్ష ప్రసారం చేశామని బీబీసీ ప్రతినిధి విచారం వ్యక్తం చేశారు. యాంకర్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఈ తప్పు జరిగిందని పొరపాటుకు చింతిస్తున్నామన్నారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాణి ఎలిజబెత్-2 ఇచ్చిన ఆతిథ్యం స్వీకరించడానికి కారులో వచ్చిన మైత్రిపాలను చూపిస్తూ... 'మే 14 నుంచి భారత ప్రధానిగా ఉన్న మోదీని చూడండి' అంటూ యాంకర్ వార్తలు చదివారు.

ఏబీఎన్‌పై దాడిపై పవన్ ప్రకటన చేయాలి: శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిమానులు దాడి చేయడం సరికాదని ఐజేయూ మాజీ సెక్రటరీ జనరల్ కె. శ్రీనివారెడ్డి అన్నారు. శనివారం ఏబీఎన్ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మీడియాపై దాడి ఆత్మహత్యా సదృశ్యం మని అన్నారు. ఏబీఎన్‌పై దాడి పట్ల పవన్ తక్షణమే ప్రకటన చేయాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయంలో వచ్చిన నాయకుడు చాలా బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఏబీఎన్‌పై జరిగిన దాడి సరికాదని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మీడియాను విమర్శించడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. పవన్‌కు ఇది గుణపాఠం కావాలని, పవన్ తీరు ఇలాగే ఉంటే రాజకీయాల్లో గౌరవం ఉండదని ఆయన అన్నారు.

5 రోజుల పోలీస్ కస్టడీకి ప్రొ. నిర్మలాదేవి

రాజధాని వార్తలు చెన్నై: అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్మలాదేవిని ఐదురోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. అనైతిక కార్యకలాపాల వెనుక ముగ్గురు మంత్రులు, ఐదుగురు ఐఏఎస్ అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. వారందరికీ ఆమె తరచూ ఫోన్లు చేయడం, గంటల తరబడి జరిపిన వాట్సాప్ సంభాషణలను సీబీసీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీబీసీఐడీ ఎస్పీ రాజేశ్వరి నేత అత్వంలో నిర్మలాదేవి కేసు విచారణ జరుగుతోంది. నిర్మలాదేవిపై లెక్కలేన్ను ఫిర్యాదులు అందుతున్నాయి. ఇందుకు సంబంధించి పోలీసు అధికారి ఒకరు మాట్లాడుతూ విద్యార్థినులను లైంగిక అవసరాలకు ప్రలోభపెట్టడంపై ఉన్నతవిద్యాశాఖకు గత నెలలోనే ఫిర్యాదులు అందాయి. కొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒక నివేదిక తయారుచేసి అధికారులకు పంపారు. అయితే వారు ఎటువంటి చర్య తీసుకోలేదు. దీంతో సదరు నివేదికను గవర్నర్ కార్యదర్శి రాజగోపాల్ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం విచారణకు వచ్చిన కమిషన్ చైర్మన్ ఆర్ సంతానంను అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఒక్క నిర్మలాదేవి విషయమేగాక ఉన్నతవిద్యాశాఖలో చోటుచేసుకున్న అనేక అక్రమాలను ఆయన ముందుంచారు. ఇదిలాఉండగా, నిర్మలాదేవి మొబైల్ ఫోన్‌లో ముగ్గురు మంత్రులు, ఐదుగురు ఐఏఎస్ అ్యధికారులు, ఉన్నత విద్యాశాఖలో పచేసే మరికొందరు అధికారులతో సంభాషణలు, ఫొటోలతో కూడిన ఆధారాలను సీబీసీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో నిర్మలాదేవిని సస్పెండ్ చేస్తూ జారీఅయిన ఉత్తర్వులను రద్దు చేయాల్సిందిగా ఆమె ఒత్తిడి మేరకు మదురై కామరాజ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. యూనివర్సిటీలో పట్టు కోసం నిర్మలాదేవి పలువురితో స్నుహితంగా మెలిగిందని, విద్యార్థినులతో 'విందు' ఏర్పాట్లు చేసిందు విచారణలో వెలుగుచూసింది. విద్యార్థినులను లైంగికంగా లొంగదీసుకునేందుకు వారికి చుడిదార్లు, చీరలు కొనిచ్చినట్లు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి పలువురు విద్యార్థినులను శుక్రవారం విచారించారు. ఈ రకంగా వచ్చిన అక్రమార్జనతో వీసీ పోస్టు సంపాదించాలు భావించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మరిన్ని ఆధారాల కోసం కమిషన్ చైర్మన్ సంతానం శుక్రవారం కళాశాలలో విచారణ జరిపారు. నిర్మలాదేమి పోలీస్ కస్టడీకి అనుమతించాలు కోరుతూ సీబీసీఐడీ చేసిన విజ్ఞప్తి శుక్రవారం మదురై సెాత్తూరు కోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. నిర్మలాదేవిని వెంటపెట్టుకుని పోలీసులు రావడంతో మాదర్ సంఘం కార్యకర్తలు ఆమెను ముట్టడించి నిరసన నినాదాలు చేశారు.

కన్నీరు రానీయని ఉల్లి

ఉల్లి.. దాన్ని కోసేవారికి కన్నీరు రాక తప్పదు. ఎప్పుడూ కంటనీరు పెట్టు కఠిన హృదయులైనా 'ఉల్లి' ధాటికి కన్నీరు ఉబికి రావాల్సిందే. అయితే కంట నీరు రాకుండా ఉండే ఉల్లిని తయారు చేసేందుకు చాలామంది శాస్త్రవేత్తలు చాలా ప్రయత్నాలే చేశారు. కొందరు సఫలమయ్యారు కూడా. 1980 నుంచి అమెరికాలోని వాషింగ్టన్, కెనడా పంటపొలాల్లో పలు రకాల ఉల్లి జాతుల మధ్య సహజంగా సంకరం జరపడం వల్ల తాజాగా కొత్త రకం ఉల్లి ఆవిర్భవించింది.

దీని పేరే 'సుయాన్'. జన్యుమార్పుల వల్లే ఇది రూపొందిందు చెబుతున్నారు. ఈ ఉల్లి తియ్యటి రుచి కలిగి ఉంటుందు, కోసినప్పుడు కన్నీరు రాదు పేర్కొంటున్నారు. సుయాన్ భారత్‌కు ఎప్పుడెప్పుడు వస్తుందా.. ఎప్పుడెప్పుడు కొనేద్దామా అనుకుంటున్నారా.. దానికి ఇంకాస్త టైం ఉంది లెండి!

7న ఆర్థిక మంత్రుల భేటీ

- బీజేపీయేతర అన్ని రాష్ట్రాలకూ ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ లేఖలు
- ఆర్థిక నిపుణులకూ ఆహ్వానాలు
- 15వ ఆర్థిక సంఘం సిఫారసులు సహా 7వ షెడ్యూల్ హక్కులూ చర్చనీయాంశాలు

రాజధాని ప్రతినిధి, అమరావతి : రాష్ట్రాల ఆర్థిక శాఖమంత్రుల రెండో విడత భేటీకి తేదీ ఖరారైంది. వచ్చేనెల ఏడో తేదీన విజయవాడలో ఈ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు ఆర్థిక శాఖ అజెండాను సిద్ధం చేసింది. ముందుగా దక్షిణాది రాష్ట్రాలకు లేఖలు రాశారు. దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాలకూ త్వరలోనే లేఖలు రాయాలని నిర్ణయించారు. విజయవాడలో ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షోపన్యాసం ఇవ్వనున్నారు.

కేరళలోని తిరువనంతపురంలో జరిగిన సమావేశం అనంతరం ఇక్కడ ఏర్పాటవుతున్న ఈభేటీలో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం సిఫార్సులపై చర్చించనున్నారు. ఇప్పటికే ఆర్థిక సంఘం తన పనిని ప్రారంభించినందున రాష్ట్ర వాటా నిధుల కేటాయింపుపై వ్యతిరేక ప్రభావం పడే ప్రమాదం ముంచుకొస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. ఇటువంటి అనేక సమస్యలపై ఒక రోజు సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలు కేంద్ర ఆర్థిక విధానాల వల్ల ఎదుర్కొంటున్న ఉమ్మడి సమస్యలపైనా చర్చించనున్నట్లు వారు ఆయా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తాజా కేంద్ర విధానాలు, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల వల్ల ఆర్థికంగా సమాఖ్య స్ఫూర్తి (ఫిస్కల్ ఫెడరలిజం) దెబ్బతినే పరిస్థితి ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రాలకు 7వ షెడ్యూల్ ద్వారా సంక్రమించిన హక్కులపైనా ఈ భేటీలో చర్చించన్నారు. ఈ భేటీకి ఆహ్వానించే ఆర్థిక నిపుణుల జాబితా కూడా సిద్ధం చేశారు. ఇప్పటికే వారిలో కొందరిని అధికారులు సంప్రదించారు. భేటీల్లో పాల్గొని ఆర్థిక అంశాలపై జరిగే చర్చలో పాల్గొనాలని వారికి విజ్ఞప్తి చేశారు.

పిల్లలకు వేసవి ఈత శిక్షణా శిబిరం

రాజధాని ప్రతినిధి, అమరావతి : అక్వా డెవిల్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన పిల్లలకు వేసవి ఈత శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.ఎస్.రామచంద్రరావు, లింగిపిల్లి రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత పదేళ్లుగా చిన్నారులకు శిక్షణ ఇప్పిస్తున్నామని, ఈ ఏడాది ఏప్రిల్ 26 నుంచి మే 19వ తేదీ వరకూ ఉదయం ఆరుగంటల నుండి ఎనిమిది గంటల వరకూ శిక్షణా శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. 15 సంవత్సరాలలోపు పిల్లలకు తర్ఫీదు పొందినవారితో, ఈతలో ప్రావీణ్యం ఉన్న సభ్యుల పర్యవేక్షణలో శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తిగల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల వయస్సు ధృవీకరణతోపాటు పాస్‌పోర్టు సైజు ఫోటోతో అసోసియేషన్ ఆఫీసులో 22వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. దీంతోపాటు రూ.300 ఫీజు చెల్లించాలని వారు కోరారు. ఇతర వివరాలకు శిక్షణా శిబిరం కన్వీనర్ సిహెచ్.ఎల్. నరసింహారావు ఫోన్ నెంబరు 9948417598, ఆఫీసు ఫోన్ నెంబరు 9885072424 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

సెలవులోచ్...

(మొదటిపేజీ తరువాయి)

నుంచి భావనలు విరబూసేందుకు ఈసీజన్ అంత గొప్పది ఇంకొకటి లేదని చెప్పేవారూ ఉన్నారు. అదీ వేసవి ప్రత్యేకత.

ఈ సీజన్‌లో మామిడికాయలు తింటే కలిగే అనుభూతి చెప్పనక్కర్లేదు. పులుపు, తీపి, రసాలు, గట్టి మామిడి అబ్బో ఇందులో ఎన్నెన్ని రకాల్లో పుల్ల మామిడికి ఉప్పు, కారం దట్టించి తింటే అబ్బ ఆ రుచే వేరు కదా! ఒక్కసారిగా బాల్యం గుర్తుకొస్తోంది కదా! చిన్నతనంలో మామిడి కాయలతో ఆటలు ఆడిన విషయాలూ గుర్తుండే ఉంటాయి. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు అంతా కలిసి ఆడే ఆటల్లో గెలిచినవాళ్ళకి అదనంగా ఒక పండు. వేసవిలో అడపాదడపా వచ్చే వర్షపు జల్లుల్లో తడవడం భలేగా ఉంటుంది. ఈ అనుభూతులు అన్నింటినీ మీ పిల్లలకీ అందించండి. వారికీ వేసవి అంటే ఆనందానుభూతుల సీజన్‌గా మార్చండి. జీవితాంతం గుర్తుంచుకునే జ్ఞాపకాల దొంతర చేయండి.

వేసవిలో విహారాలూ ఉండాలి. అవి ఎక్కడికైనా కావచ్చు. అది నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఏవైనా అవ్వచ్చు. కొండలు, బీచ్‌లు, పుణ్యక్షేత్రాలు, పవిత్ర స్థలాలు ఇంకెక్కడైనా వెళ్ళవచ్చు. ఈ సీజన్‌లో ఏద

కామన్‌వెల్త్‌లో బంగారు చాను

మీరాబాయి చాను

కామన్‌వెల్త్ క్రీడల్లో అలవోకగా బరువులెత్తి పసిడి పతకాన్ని సాధించిన వెయిట్‌లిఫ్టర్.అందరికీ తెలిసింది ఇదే..కానీ బాల్యంలో చాలా కష్టాలు పడింది చాను.ఇంట్లో వంటకోసం చాను కట్టెలు కొట్టి, తేచ్చే సంగతి ఎవరికీ తెలియదు. ఇంఫాల్‌కు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంగ్‌పొక్ కాక్‌చింగ్ గ్రామంలోని పేద కుటుంబంలో పుట్టింది చాను.చాను తండ్రి ఓ చిరుద్యోగి. కుటుంబం పెద్దది. ఇంట్లో ఆరుగురు సంతానంలో చాను చిన్నది. వంట చెరుకు కోసం సోదరులతో కలిసి అడవికి వెళ్లేది. తన కన్నా పెద్దవాళ్లు ఎత్తలేని బరువును కూడా ఆమెసులభంగా ఎత్తేది. చిన్నప్పటి నుంచీ చాను

ఆమె

చాలా చురుకుగా ఉండేది. సవాళ్లను ఎప్పుడూ నవ్వుతూ, ప్రశాంతంగా ఎదుర్కోవడం ఆమెకున్న అలవాటు. అలా ఆమె వెయిట్ లిఫ్టింగ్‌లోకి వచ్చింది. తండ్రి ప్రోత్సాహం లభించింది. రియో ఒలింపిక్స్‌లో కనీసం పోటీని కూడా పూర్తిచేయలేదని సోషల్ మీడియాలో ఆమెనులక్ష్యంగా చేసుకుని అనేక విమర్శలు ఎదురయ్యాయి. క్రీడాభిమానులు ఆమెను దుయ్యబట్టారు.ఫలితంగా మీరా డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. ఒక దశలో క్రీడలను వదిలేయాలనుకుంది కానీ వైద్యుల కౌన్సిలింగ్ అనంతరం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో మళ్లీ వెయిట్ లిఫ్టింగ్‌పై దృష్టిపెట్టింది. విజయం సాధించినప్పుడు అందరి మెచ్చుకోళ్లు ఉంటాయి. అదే విజయాన్ని చేజార్చుకున్నప్పుడు వచ్చే విమర్శలను తట్టుకుని నిలబడటం చాలా కష్టం అలా క్రీడల నుంచి వైదొలగాలనుకున్న మీరా ఏడాదిలోనే పుంజుకుని ఇప్పుడు కామన్‌వెల్త్‌లో స్వర్ణాన్ని గెలుచుకుంది. 2014 కామన్‌వెల్త్ క్రీడల్లో బంగారు పతకం గెలవడంతో చాను కుటుంబం ఆర్థిక సమస్యల నుంచి బయటపడింది. ఇప్పుడు కూడా చాలా అలవోకగా చాను స్వర్ణం గెలవడంతో ఆ కుటుంబం చాలా ఆనందపడుతోంది.

విలువలతోనే బంగారు భవిత

రాజధాని ప్రతినిధి, తుళ్ళూరు : విలువలతో కూడినవిద్యను బోధించడంతోనే విద్యార్థులకు బంగారు భవిత ఉంటుందని, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా తుళ్ళూరులోని మేరిమాత ఆంగ్లమాధ్యమ హైస్కూల్లో రాత్రి నూతన భవనాన్ని మదర్ జనరల్(ఆర్టీఎఫ్) మెరియాన్నెలాగ్రిగోలన్ ప్రారంభించగా.. మొదటి అంతస్తును ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రారంబించిరు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నూతనరాజధాని అమరావతిలో మొట్టమొదటి సీబీఎస్‌ఈ కోర్సును ప్రవేశపెట్టిన ఘనత మేరిమాత హైస్కూల్‌కే దక్కుతుందన్నారు. విలువలతో కూడిన విద్య అందిస్తే విద్యార్థుల భవిత బంగారు బాటపడుతుందని తెలిపారు. గుంటూరు బిషన్ చిన్నాబత్తిన భాగ్యయ్య జ్యోతిప్రజ్వలనం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సిస్టర్ వలసమ్మ, తాడికొండ మార్కెట్ యార్డు మాజీచైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, తుళ్ళూరు ఆర్సిఎం విచారణ గురువు ఇన్నారెడ్డి, తుళ్ళూరు ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ జొన్నలగడ్డ శంకరావు, తుళ్ళూరు ఎత్తిపోతల పథకం రైతుకమిటీ ఛైర్మన్ జొన్నలగడ్డ రవి కుమార్, అనుమోలు సత్యనారాయణ, జొన్న కూటి ఏడు కొండలు, మేకల చిన్నబ్బాయ్, పాఠశాల ప్రిన్సిపల్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కాలమ్

మినరల్ వాటర్ మంచిదా?
జనరల్ వాటర్ మంచిదా?

మనం నీరు త్రాగేముందు ఈ మధ్య కాలంలో ఏవేవో యంత్రాల ద్వారా శుద్ధి చేసిన మినరల్ వాటర్ ని కొని అవే మంచివి. అని లీటర్ 4.రూ నుండి 5 రూ.లు పెట్టి కొంటున్నాం. కిన్లే లాంటి పెద్ద వ్యాపార సంస్థలు లీటర్ డబ్బా 20/- అమ్ముతున్నారు. కాని వాటిలో స్వచ్ఛత ఉందా.... అనే సందేహం... చాలా మందిలో ఉంది.

కాని ఈ మధ్య చేసిన సర్వేలలో తేలిన విషయం...

ఏమంటే... నీళ్ళలో ఒక కెమికల్ కలిపి వాటిని మినరల్ వాటర్ లా అమ్ముతున్నారు. దీని వలన ప్రమాదమే... కాని ఉపయోగం లేదు. ఆరోగ్యం కోసం డబ్బులు వెచ్చిస్తూ.. అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు.

✓ బయట మార్కెట్‌లో కొనే మినరల్ వాటర్ వలన మన శరీరంలో ఎముకల చుట్టూ ఉండే కాల్షియం కరిగి పోయి ఎముకలు డొల్ల అవుతున్నాయి.

దీని వలన ఎముక పటుత్వం కోల్పోయిన చిన్న చిన్న ప్రమాదాలకే విరిగి పోతున్నాయి. ఇంతకీ విషయం ఏంటంటే!

భారత దేశంలో ఉన్న మన పూర్వికులు కొన్ని లక్షల సంవత్సరాల క్రితమే... మన ఆరోగ్యం కోసం కొన్ని సూత్రాలు చెప్పారు.

అందులో ఇది ఒకటి.నీటిని శుభ్రపరిచేందుకు రాగి, ఇత్తడి బిందెలు, చెంబులు వాడేవారు.

వీటిని వాడటం వలన నీటిలో ఉండే సూక్ష్మ క్రిములు చనిపోతాయి.

ఈ మధ్య జరిగిన ఒక ప్రయోగంలో "రోబ్ రీడ్"

అనే శాస్త్రవేత్త ప్లాస్టిక్ పాత్రలు, మట్టి పాత్రలు, ఇత్తడి, రాగి పాత్రలలో విరోచన కారి అయిన ఒక సూక్ష్మ క్రిమిని వేశారు.

దీనిని 24 గంటల తరువాత పరిశీలించగా ఇత్తడి రాగి పాత్రలలో వేసిన క్రిములు 99శాతం నశించి పోయాయి.

కాని ప్లాస్టిక్, పాత్రలలో వేసిన క్రిమి 24 గంటలకి రెట్టింపు అయింది. 48 గంటలకి రెండు రెట్లు రెంట్టింపు అయిందని కనుగొన్నారు.

ఈ మధ్య కాలంలో స్టార్ హోటళ్లలో రాగి పాత్రలని వాడటం గమనార్హం.

ఎందుకంటే వారి కస్టమర్స్ ఆరోగ్యం వారికి ముఖ్యం కదా.

కనుక రాగి, ఇత్తడి పాత్రలను వాడండి. ఆరోగ్యాన్ని కాపాడుకొండి.

రాజధాని క్లాసిఫైడ్స్

నివాస ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఇతరములు

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

పి.యల్.సి.బి డెవలపర్స్
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9440662699

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

షాప్స్

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

వాణిజ్య ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఐనవోలు
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9440662699

బ్యాంకులకు మున్ముందు గండమే

- భారీగా పెరగనున్న నిరర్థక ఆస్తులు
- రేటింగ్ ఏజెన్సీ క్రిసెల్ హెచ్చరిక

ముంబై : 2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నిరర్థక ఆస్తులు భారీగా పెరుగుతాయని రేటింగ్ ఏజెన్సీ క్రిసెల్ హెచ్చరించింది. బ్యాంకు కుంభకోణాలు, అవకతవకలపై విచారణతో కొత్త ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. మొండి బకాయిల సమస్యను వేగంగా పరిష్కరించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిబంధనలను కఠినతరం చేస్తూ ఫిబ్రవరిలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇది ఎగవేతదార్లకు ఒక ప్రమాద ఘటికగా పనిచేయగలదని ప్రభుత్వం పేర్కొన్న సంగతి తెలిసిందే. కఠిన నిబంధనల కారణంగా మార్చి 2018 గణాంకాలను పరిశీలిస్తే మొండి బకాయిలు కాస్త తగ్గినట్లు కనిపించినా, 2018-19 ఆర్థిక సంవత్సరం మధ్య కాలానికి మళ్లీ పెరుగుతాయని, అక్కడి నుంచి నెమ్మదిగా తగ్గుతాయని క్రిసెల్ తెలిసింది. ఈ ఆర్థిక సంవత్సరాన్ని బ్యాకింగ్ వ్యవస్థకు గణాంక సంవత్సరంగా క్రిసెల్ అభివర్ణించింది. గతేడాది మార్చితో ముగిసిన త్రైమాసికానికి 9.4 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు ఈ మార్చి త్రైమాసికానికి 11 శాతంగా ఉంటాయని క్రిసెల్ అంచనా వేసింది. ఆ తర్వాత నెమ్మదిగా పెరిగి 11.5శాతానికి చేరతాయని, మార్చి 2019 నాటికి 10.3 శాతానికి తగ్గుతాయని సీనియర్ డైరెక్టర్ సోమశేఖర్ వేమూరి తెలిపారు. ఒకసారి నిరర్థక ఆస్తుల బెడద పోతే, వృద్ధిరేటు పెరుగుదల కార్యక్రమాలపై దృష్టి సారించడంతో పాటు, నిర్వహణ లాభాలను ఆర్జించవచ్చని సోమశేఖర్ పేర్కొన్నారు. అయితే అదే సమయంలో బ్యాంకు కుంభకోణాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇలాంటి కుంభకోణాలు వృద్ధిరేటుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఆర్థిక సంవత్సరానికి కార్పొరేట్ రుణాలు 5.5శాతానికి పెరుగుతాయని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ క్రెడిట్ 20 శాతానికి పెరగనుండగా, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 10శాతానికి చేరే అవకాశం ఉంది. మొండి బకాయిల సమస్యను వేగంగా పరిష్కరించడానికి వ్యవస్థకు 'గణాంక సంవత్సరంగా' క్రిసెల్ అభివర్ణించింది. గతేడాది మార్చితో ముగిసిన త్రైమాసికానికి 9.4 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు ఈ మార్చి త్రైమాసికానికి 11శాతంగా ఉంటాయని క్రిసెల్ అంచనా వేసింది. ఆ తర్వాత నెమ్మదిగా పెరిగి 11.5శాతానికి చేరతాయని, మార్చి 2019 నాటికి 10.3శాతానికి తగ్గుతాయని సీనియర్ డైరెక్టర్ సోమశేఖర్ వేమూరి తెలిపారు. ఒకసారి నిరర్థక ఆస్తుల బెడద పోతే, వృద్ధిరేటు పెరుగుదల కార్యక్రమాలపై దృష్టి సారించడంతో పాటు, నిర్వహణ లాభాలను ఆర్జించవచ్చని సోమశేఖర్ పేర్కొన్నారు. అయితే అదే సమయంలో బ్యాంకు కుంభకోణాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇలాంటి కుంభకోణాలు వృద్ధిరేటుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఆర్థిక సంవత్సరానికి కార్పొరేట్ రుణాలు 5.5శాతానికి పెరుగుతాయని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ క్రెడిట్ 20శాతానికి పెరగనుండగా, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 10శాతానికి చేరే అవకాశం ఉంది. మొండి బకాయిల సమస్యను వేగంగా పరిష్కరించడానికి ఆర్‌బీఐ సరికొత్త నిబంధనలను తీసుకొచ్చింది. రుణాల చెల్లింపు జరగకపోతే దానిని వేగంగా గుర్తించడంతో పాటు.. అంతే వేగంగా సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. ఆరుకు పైగా రుణ పునర్నిర్మాణ వ్యవస్థలను రద్దు చేసింది. దానికి బదులుగా ఎగవేతదారుగా లేదా ఆ ఖాతాను దివాలాగా ప్రకటించడానికి బ్యాంకులకు 180 రోజుల గడువును ఇచ్చింది.

కొత్త నిబంధనలు ఇవే!

- రూ.2,000 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ రుణాల బకాయిలు అందకపోతే 180 రోజుల్లోగా పరిష్కర ప్రణాళిక అమలు జరగాలి. లేదంటే..దివాలా ప్రక్రియను మొదలుపెట్టాలి.
- ఆర్‌బీఐ మార్గదర్శకాలను పాటించడంలో విఫలమైతే బ్యాంకులు అపరాధ రుసుములను ఎదుర్కోవాల్సి వస్తుంది.
- ప్రస్తుత కార్పొరేట్ రుణ పునర్నిర్మాణ పథకం, వ్యూహాత్మక రుణ పునర్నిర్మాణ పథకం (ఎస్‌డీఆర్), స్కీమ్ ఫర్ సస్టెయినబుల్ స్ట్రక్చరింగ్ ఆఫ్ స్ట్రెస్డ్ అసెట్స్ (ఎస్4ఏ) తదితర వ్యవస్థలను ఆర్‌బీఐ ఉపసంహరించింది.
- అదే సమయంలో సంయుక్త రుణ బృందాన్ని (జేఎల్‌ఎఫ్) సైతం రద్దు చేశారు.
- రూ.5 కోట్ల కంటే ఎక్కువ రుణం తీసుకున్న వారి విషయంలో వారం వారీ నివేదికలు సమర్పించాలి. ఒక వేళ ఎగవేత జరిగితే బ్యాంకులు 180 రోజుల్లోగా ఒక పరిష్కార ప్రణాళికతో రావాలి. అప్పటికీ ప్రయోజనం లేకుండా.. 15 రోజుల్లోగా ఆ ఖాతాను ఐబీసీకి సిఫారసు చేయాలి.
- అన్ని బ్యాంకులు ఏప్రిల్ 1,2018 నుంచి నెలవారీ పద్ధతిన తమ నివేదికలను సెంట్రల్ రిపాజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్ (సీఆర్ఐఎల్‌సీ)కు సమర్పించాల్సి ఉంటుంది.

సెప్టెంబరు 6 నుంచి 9వరకు
జాతీయ పర్యాటక నిర్వాహకుల సమ్మేళనం

- ఐ.ఎ.టి.ఓ. సహకారంతో విశాఖలో నిర్వహణ
- దేశ, విదేశీ పర్యాటకుల వెల్లువ
- ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ

రాజధాని ప్రతినిధి, విజయవాడ: నవ్యాంధ్రలో చూడడానికి ఏముందని కొందరు అడుగుతున్నారు? అసలు ఇక్కడ ఏం లేదో మీరే చెప్పండని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. ఒకప్పుడు ప్రసిద్ధ దేవాలయాలకు మాత్రమే పర్యాటకులు వచ్చేవారు...ఇపుడు ఇక్కడ లేనిది లేదు... మెడికల్ టూరిజం, ట్రైబల్, ఎడ్వంచర్,ఎకో, బుద్ధిస్ట్, ఫారెస్ట్...ఇలా అన్ని రకాల పర్యాటకాలకు నవ్యాంధ్ర ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. నవ్యాంధ్రలో దేశ, విదేశీ పర్యాటకుల అభివృద్ధికి విశాఖలో సెప్టెంబరు 6 నుంచి 9 వరకు ఇండియన్ టూర్ ఆపరేటర్ల సమ్మేళనాన్నినిర్వహించనునట్లు మంత్రి అఖిల ప్రియ వివరించారు. విజయవాడలోని హోటల్ మురళీ ఫార్చూన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి అఖిల ప్రియతోపాటు ఇండియన్ టూర్ ఆపరేటర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ఏపీటీడీసీ ఛైర్మన్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో నవ్యాంధ్ర ప్రదేశ్ లో తొలిసారిగా జాతీయ పర్యాటక నిర్వాహకుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని, ఇందులో దేశవ్యాప్తంగా 1,100 మందికి పైగా టూర్ ఆపరేటర్లు పాల్గొంటారని మంత్రి అఖిల ప్రియ తెలిపారు. దేశ, విదేశాల్లో పర్యాటకంలో వచ్చిన మార్పులు, అత్యుత్తమ ప్రమాణాలపై ఈ సమ్మేళనంలో చర్చిస్తామని, ఆపరేటర్లకు నవ్యాంధ్రలో పర్యాటక ప్రాంతాల టూర్ విజిట్ కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. దీని వల్ల ప్రయివేటు ఆపరేటర్లు తాము స్వయంగా అనుభూతి పొంది, దేశ, విదేశీ పర్యాటకులను తీసుకువస్తారని అన్నారు. ఇందుకు తగినట్లుగా పర్యాటక ప్రదేశాలు, హోటళ్లు, ఆతిథ్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు.

సీఎం చంద్రబాబు పేరు చెపితే... ఏపీ పర్యాటకం గుర్తుకు రావాలి: మంత్రి అఖిల ప్రియ

దేశ, విదేశాల్లో సీఎం చంద్రబాబు పేరు చెపితే... హైదరాబాద్ నగరం గుర్తుకు వస్తుందని, ఇపుడు ఇక అమరావతి, ఏపీలోని పర్యాటక ప్రదేశాలు గుర్తుకు రావాలని పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. తాను ఇటీవల లండన్, స్పెయిన్ వంటి దేశాల్లో పర్యటించినపుడు చాలా మంది నవ్యాంధ్రలో టూరిజంపై ఆసక్తి కనబరిచారని, ముఖ్యంగా శ్రీలంక, సింగపూర్, థాయ్ ల్యాండ్ వంటి దేశాల వారు నవ్యాంధ్ర ప్రదేశ్ లోని బౌద్ధ ఆరామాలను సందర్శించేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. విదేశీ పర్యాటకులు ఏదో ఒక ప్రదేశానికి వచ్చి వెళ్ళిపోయేలా కాకుండా, కొద్ది రోజులు ఉండి, టూరిస్ట్ సర్క్యూట్లు అన్ని తిరిగి వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. గత రెండేళ్ళలో పర్యాటకులను ఆకర్షించేందుకు అద్భుతమైన ఈవెంట్స్ నిర్వహించిన టూరిజం శాఖ, ఈ ఏడాది పర్యాటక స్థలాల్లో మౌళిక వసతులు, అభివృద్ధిపై దృష్టి పెడుతోందన్నారు. ఇండియన్ టూర్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు ప్రణబ్ సర్కార్ మాట్లాడుతూ, ఏటా జరిగే ఈ జాతీయ సదస్సును ఏపీలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు కోరిక మీద సెప్టెంబరలో విశాఖలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. మైస్ టూరిజం వల్ల ఏపీలో పర్యాటక అభివృద్ధి 30 శాతం పెరుగుతుందని, నిరుద్యోగులకు ఉపాధి కూడా లభిస్తుందన్నారు.ఇండియన్ టూర్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షుడు రాజీవ్ మెహ్రా మాట్లాడుతూ, సెప్టెంబరు 6న విశాఖ నొవోటెల్ లో ఈ సమ్మేళనం ప్రారంభం అవుతుందని, 7న విశాఖ బీచ్ ఒడ్డున రన్ ఫర్ టూరిజం నిర్వహిస్తామన్నారు. ఏపీటీడీసీ ఎండి హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, విశాఖలో జరిగే ఇండియన్ టూరిస్ట్ ఆపరేటర్ల సమ్మేళనం ఏపీ పర్యాటకానికి కొత్త ఊపు తెస్తుందన్నారు. దీనికి అనుగుణంగా ఏపీటీడీసీ ఈ ఏడాది 6 కొత్త పర్యాటక స్థలాలను అభివృద్ధి చేస్తోందని వివరించారు.

ఈ దేశం ఎటుపోతోంది ?

ఎనిమిదేళ్ల ఆసిఫా.. లేత గులాబీరంగు, చర్మం, కోలముఖం, కోటేరు ముక్కు, చారడేసి కళ్లు, అమాయకమైన మైన చూపులు.. అడవిలో చెట్టులా, సరస్సులో స్వచ్ఛమైన నీటిలా.. గొర్రెలు, ఆవులు,గుర్రాలకు కూడా నేస్తంగా మెలిగిన ఆసిఫాను అడవిలోని క్రూరమృగాలు, విషజంతువులు హాని చేయలేదు. అయితే జనారణ్యంలోని ముసలి నక్కలు, కామపిశాచుల కళ్లు పడ్డాయి.. వారి చేతుల్లో నరక యాతన అనుభవించి కన్నుమూసింది. ఎనిమిదేళ్ల పిల్లను చూసినా నీచకోరికలు వస్తున్న దుర్మార్గులకు ఏం శిక్ష వేయాలి అనేది దేశ ప్రజలే నిర్ణయించాలి.

బేటీ బచావో అని ప్రగల్భాలు పలికిన మోడీ, అసిఫా ఘటనపై జాతీయ, అంతర్జాతీయంగా ప్రజాగ్రహం పెల్లుబికిన తర్వాత తప్పనిసరై, అదీ మూడునెలల తర్వాత మొక్కుబడిగా దోషులను వదిలిపెట్టబోం.. అని మహారొటీన్ డైలాగే చెప్పారు. ఆయన మాటల్లో ఎలాంటి భరోసా కన్పించలేదన్నది మాత్రం నిజం. అదే దేశప్రజలను కలచివేస్తోంది. పసిదాన్ని మహాఘోరంగా చిదిమేసిన కఠినాత్ములపై హిందూ ఏక్తామంచ్‌కు చెందిన సభ్యులు హిందువులపై కేసులు పెడితే ఊరుకోబోమని, ఇద్దరు బీజేపీ మంత్రులతో సహా హిందూత్వవాదులంతా జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీలు నిర్వహించడం, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా జమ్ముకాశ్మీర్ బార్ అసోసియేషన్ ధర్నాలు నిర్వహించడం సామాన్య మానవుడికి వణికిస్తోంది. జనవరి 10న అసిఫా కనిపించకుండా పోతే 12న పోలీసు కేసు నమోదు చేస్తే ఎవరితోనే లేచిపోయి ఉంటుందన్న పోలీసుల దురహంకారాన్ని ఎమనుకోవాలి ?.. కథువా దోషులకు బీజేపీ మంత్రులు మద్దతు నిర్వహించడాన్ని మిత్ర పక్షం పీడీపీ సమర్థించింది. పీడీపీ సీనియర్ నాయకులు కథువాలో బీజేపీ మంత్రుల చర్యలను ప్రస్తుతించింది. ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ దురదృష్ట ఘటన కాశ్మీర్‌లోయలోని వారిని ఒక్కటి చేసిందని, బీజేపీని పొగిడింది. అయితే ప్రజాగ్రహాన్ని చవిచూసిన తర్వాత కాశ్మీర్ ప్రభుత్వం ఫాస్టుట్రాక్‌కోర్టులో ఈ కేసును మూడు నెలల్లో విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. కథువాలో మతం పేరిట చేసిన ఘోరం,ఆపై ప్రభుత్వాన్ని, పోలీస్‌శాఖలపై చేస్తున్న ఘటనను పరిశీలించినవారికి 2002లో గుజరాత్‌లో ముస్లింలపై మోడీ ప్రభుత్వం చేసిన మారణహోమం గుర్తుకు రాకమానదు.

మతం పేరుతో మనుష్యులను వేధించడం, అమాయకులు, ముక్కుపచ్చలారని పిల్లలపై లైంగికదాడి, పాశవిక హత్యలు చేయడాన్ని ఈ దేశం సహించదు. యత్రనార్యస్తు పూజ్యతే యత్ర దేవతా రమంతే.. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారన్న వేద భూమి ఇది. ఏ జంతువుతోనో ఆసిఫా దోషులను పోల్చిడం వాటిని అవమాన పరచడమే అవుతుంది. ఈ కేసును మతకలహంగా చూపుతామనుకున్న నీచుల అసలు దాష్టికాన్ని బయట పెట్టిన మహిళామూర్తి పేరు శ్వేతాంబరి శర్మ. ఆమెను నిందితులు మతం పేరుతో, డబ్బుతో ఎంతగా ప్రలోభ పెట్టినా,

దేశవ్యాప్తంగా మానవతావాదులంతా ఆసిఫాకు నివాళులు ఘటిస్తూ, వీధివీధినా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజాగ్రహానికి గురైన ఇద్దరు మంత్రులు రాజీనామా చేశారు. అయితే వారిద్దరి రాజీనామాలు ఆమోదించామనిగాని, వారిని పార్టీనుంచి బహిష్కరించినట్లుగాని వార్తలు వెలువడలేదు. అంటే వారు ఏ సమయంలోనైనా ప్రభుత్వంలో పదవులు పొందే అవకాశాన్ని మాత్రం పోగొట్టుకోలేదని ప్రజలు గమనించాలి.



భయపెట్టినా రవ్వంత కూడా లొంగకుండా "నా యూనిఫామే నాకు మతం" అని వారిని తిప్పికొట్టారు. ఇంకా పలువురు కాశ్మీర్ హిందూ పండిత్ వర్గానికి చెందిన అధికారులు కూడా నిజాయితీగా పనిచేయడంతోనే కేసు ముందుకు నడుస్తోంది. ఇవాళ ఆసిఫాకు న్యాయం జరగాలని ఉద్యమిస్తున్నవారిలోనూ అధికశాతం వారే. అదే భారతీయులకు కాస్త ఊరట నిచ్చే విషయం. **వావి వరసలు, వయస్సు తారతమ్యంలేని ఇలాంటి దుర్మార్గులను ఖచ్చితంగా ఉరితీసి అసిఫా ఆత్మకు శాంతి కలిగించాలి.** అసిఫా తండ్రి ఒకటే చెబుతున్నాడు.. కుడి ఎడమకు కూడా తేడా తెలియని నా కూతురుకు హిందూ-ముస్లిం తేడా ఎలా తెలుస్తుంది? అని, నేను నాభార్యే కాదు నాపశువులు కూడా అసిఫాను మర్చిపోలేతున్నా యంటూ కుమిలిపోతూ కథువాను వదిలి కార్గిల్‌కు తరలిపోయారు.

– బోస్

అసిఫా దారుణ మృతిపై నెటిజన్ల ఆగ్రహం

నా బిడ్డ అసిఫా కోసం నేను ఎక్కడెక్కడో వెతికాను, ఎందరినో అడిగాను, నా కాళ్ళు అరిగేలా తిరిగాను. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మానేసి ఆలోచించాను. కానీ ఒక్కసారి కూడా "మందిరం" వైపు నా ఆలోచన వెళ్ళలేదు. ఎందుకంటే నాకు తెలుసు మందిరం అనేది ఎంతో పవిత్రత కలిగినది అని. అలాంటి పవిత్రత కలిగిన చోటే నా బిడ్డ నరకం అనుభవిస్తుందని నేను ఊహించనేలేదు:- (అసిఫా తండ్రి)

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆగని లైగింక దాడులు

లక్నో : కథువా, ఉన్నావ్, సూరత్‌లో మృగాళ్ల కిరాతక క్రూరత్వంపై మహిళలు, ప్రజాసంఘాలు, మానవతావాదులు వ్యక్తం చేస్తున్న నిరసనాగ్నికి దేశం యావత్తు అట్టుడుకుతుంటే.. బీజీపీ పాలిత రాష్ట్రాల్లో చిన్నారులపై లైంగిక దాడులు ఆగటం లేదు. అంతకు అంత ఘోరాలు వెలుగు చూస్తున్నాయి. చిన్నారులపై జరుగుతున్న వరుస అత్యాచార ఘటనలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ముక్కుసచ్చలారని పసిమొగ్గలను మృగాళ్లు చిదిమేస్తున్నారు. తాజాగా మరో రెండు ఘోరాలు వెలుగు చూశాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ఎటా జిల్లాల్లో పెళ్ళి వేడుకకు హాజరైన ఎనిమిదేళ్ల చిన్నారిని ఓ యువకుడు సమీపంలోని నిర్మాణంలోని భవనంలోకి లాక్కెళ్ళి అత్యాచారం జరిపి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన మూడ్రోజుల్లోనే అదే జిల్లాలో అదే తరహాఓ మరో బాలికపై లైంగిక దాడి జరిగింది.గురువారం రాత్రి ఎలా జిల్లాల్లో కులుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకలకు వెళ్లిన తొమ్మిదేళ్ల చిన్నారిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడి కిరాతంగా చంపేశాడు. పెళ్లికి సమయంలో పింటూ అనే వ్యక్తి ఇంటి డాబాపై ఉన్న పాపను సమీపంలోని

నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేసి తర్వాత గొంతు నులిమి చంపాడు. పాప కనిపించకపోవడంతో బంధువులు ఆమె కోసం గాలించారు. తెల్లవారు జామున 3 గంటలకు చిన్నారి మృతదేహం కనిపించింది. పాప తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు

నలుగురిపై అత్యాచారాలు : ఇద్దరి హత్య

చేశారు. మరో ఘటన 25 ఏళ్ల యువకుడి అరెస్టు చేశారు. నిందితుడిని రిహౌటా గ్రామానికి చెందిన ఉత్తమ్ సాహూగా గుర్తించారు. అతడు వరుడి స్నేహితుడు. నేరం చేసినట్లు నిందితుడు ఒప్పుకొన్నాడని పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎండియిన నదిలో బాలిక మృతదేహాన్ని కనుగొన్నారు. ఇక ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఓ మైనర్ బాలికపై ఆటోడ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తన తమ్ముడితో కలిసి ఇంటికి వెళుతుండగా ఆటోడ్రైవర్ ఆమెను కిడ్నాప్ చేసి బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేశాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఒడిశాలో గత ఆరు రోజుల్లో ఈ దారుణం ఐదో ఘటన కావడం గమనార్హం. జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో ఒక మహిళను ఈనెల 13న ఐదుగురు వ్యక్తులు అత్యాచారం చేశారని పోలీసులు తెలిపారు. ఢిల్లీలోనూ మరో ఘోరం జరిగింది. మూడేళ్ల బాలికపై ఓ కామాంధుడు (35) లైంగిక దాడికి ప్రయత్నించాడని పోలీసులు తెలిపారు.

ఆధునిక అగ్నిమాపక వాహనాలను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

కామన్‌వెల్త్ కథాకమీషు

ఆస్ట్రేలియాలోని కోల్డ్‌కోస్టులో కామన్‌వెల్త్ గేమ్స్ ముగిసాయి. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే కామన్‌వెల్త్ గేమ్స్ మొదలైంది రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాద దేశాల్లో. మొదట్లో వీటిని బ్రిటీష్ ఎంపైర్ గేమ్స్ అనేవారు. 1891లో బ్రిటీషు పాలనలోని అన్నిదేశాల మధ్య సుహృద్భావాన్ని నెలకొల్పే దిశలో బ్రిటన్‌కు చెందన ఆస్ట్‌లే కూపర్ 1891లో ఈ క్రీడలను ప్రతిపాదించాడు. 1911లో కింగ్ జార్జి 5 పట్టాభిషేకం సందర్భంగా వీటిని 'ఫెస్టివల్‌ఆఫ్ ఎంపైర్'గా నిర్వహించారు. 1930 నుంచి ఈ క్రీడలు ప్రారంభమయ్యాయి. 1942-46ల్లో ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాల కారణంగా ఈ గేమ్స్‌ను నిర్వహించలేదు. 1954 నుంచి 1966 వరకు ఈ క్రీడలను బ్రిటీష్ కామన్‌వెల్త్ గేమ్స్‌గా, 1978 నుంచి వీటిని కామన్‌వెల్త్ గేమ్స్‌గా పిలుస్తున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ గోల్డ్‌కోస్టులో ఏప్రిల్ 4 నుంచి 15 వరకు ఈ క్రీడలను నిర్వహించారు. ఈ ఏడాది 53 దేశాలు ఈ క్రీడల్లో పాల్గొన్నాయి. వీటిలో భారత్ దాని చుట్టుపక్కల దేశాలు, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాలు ఉన్నాయి. కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన ఆస్ట్రేలియా 80 బంగారు,59 వెండి, 59 రజత పతకాలతో మొదటిస్థానంలో నిలవగా, 45 బంగారు, 45 వెండి, 46 రజత పతకాలతో ఇంగ్లాండు ద్వితీయ స్థానంలో ఉంది. 26 బంగారు, 20 వెండి, 20 రజతపతకాలతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. మొదట్లో కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ చతికిల

పడినప్పటికీ ఆపై కొద్దికొద్దిగా పుంజుకుంటూ కనిపించింది. 1934లో మొదటిసారి భారత్ కామన్‌వెల్త్‌లో ప్రవేశించినప్పుడు రెజ్లింగ్‌లో రషీద్ అన్వర్ రజతపతకం సాధించాడు ఆఏడు ఆ ఒక్కపతకంతోనే 12వ స్థానాన్ని పొందింది.1950,'62,'82ల్లో మనదేశం పోటీల్లో పాల్గొనలేదు. 2010లో మన దేశం ఈ ఆటలకు ఆతిథ్యం ఇచ్చింది. అప్పుడు **38 బంగారు, 27 కాంస్య, 36 రజత పతకాలతో మన దేశం రెండో స్థానాన్ని సాధించింది.** కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఇదే అత్యున్నత ర్యాంకు. 2014లో జరిగిన పోటీల్లో 15 బంగారు, 30 వెండి, 19 రజత పతకాలతో ఐదోస్థానంలో నిలిచింది. ఈ ఏడాది సాధించిన మొత్తం 26 బంగారు పతకాల్లో 10 మహిళలు తెచ్చిపెట్టినవే..

పసిడి కాంతులు

ఈ ఏడాది మీరాబాయి చాను వెయిట్‌లిఫ్టింగ్‌లో తొలి స్వర్ణపతకాన్ని అందించగా, తర్వాతి స్వర్ణపతకాన్ని సంజిత చాను ఇచ్చింది.తాననలు స్వర్ణం అందించగలనని అనుకోలేదని ఆమె సంభ్రమాశ్చర్యాలతో చెప్పింది.పూనం యాదవ్ వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణం సాధించగా, శ్రేయాసింగ్ షూటింగ్‌లో మనూబాకర్ బాక్సింగ్,2011లో, అర్జున అవార్డు గ్రహీత తేజస్విని సావంత్ 50 మీటర్ల ఇ-పొజిషన్స్ విభాగంలో స్వర్ణం, మనికా బాత్రా టెన్నిస్‌లో మేరీకోమ్ బాక్సింగ్‌లో స్వర్ణం సాధించారు. ఇప్పటికే ఈమె ఐదుసార్లు పతకాలు సాధించడమేకాకుండా రాజ్యసభ సభ్యురాలిగా కూడా కొనసాగుతున్నారు. బాడ్మింటన్‌లో సైనానెహ్వాల్, షూటర్ హీనా

2022లో ఇంగ్లాండులోని బర్మింగ్ హామ్‌లో జూలై 27 నుంచి ఆగస్టు 7 వరకు జరగబోయే కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశిద్దాం...

సింధు ఎయిర్ రైఫిల్స్‌లో పసిడి పతకాలు అందుకున్నారు.

పురుషుల హవా...

నీరజ్ చోప్రా మెన్స్ జావెలెన్ త్రోలో రుత్విక, అశ్విని, సిక్కి, సాత్విక్ ప్రణవ్, చిరాగ్‌లు మిక్సిడ్ బ్యాట్‌మింటన్‌లో పసిడి పతకం అందుకున్నారు. వికాస్ కృష్ణన్ మెన్స్ 75 కేజీలు, గౌరవ్ సోలంకి 52కేజీల వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణం గెలుచుకున్నారు. అనిష్ భావనేవాలే మెన్స్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. జితురామ్ 10 మీటర్లు ఎయిర్ ఫిస్టల్, సంజీత్ రాజ్‌పుత్ 50 మీటర్ల రైఫిల్‌ల్లో స్వర్ణాలు అందుకున్నారు. టేబుల్ టెన్నీస్ మెన్స్ టీంలో సాథయాన, శరత్,హర్మీల్, సునీల్, అమృత్‌రాజ్ స్వర్ణం అందుకోగా ఆచంట శరత్ కుమార్, సాథియాన్ జీ జంటగా టీటీలో గోల్డ్ అందుకున్నారు. బరువులెత్తడంలో నితీష్‌కుమార్ శివలింగ్ మన్స్ 77 కేజీలు, వెంకట్ రాహుల్ 85కేజీలు, ప్రదీప్ సింగ్ 105కేజీలు, సుశీల్ కుమార్ 74కేజీల విభాగం, రాహుల్ అవేర్ 57 కేజీ, భజరంగ్ పునియా 65 కేజీలు, సుమిత్ 125 కేజీల విభాగంలో స్వర్ణాలు సాధించారు.

రూ.50లక్షల చెక్కు అందజేసిన సీఎం

రాజధాని ప్రతినిధి, అమరావతి: కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన రాగాల వెంకట రాహుల్ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు, క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రూ.50 లక్షల చెక్కును, గ్రూప్-2 ఉద్యోగాన్ని రాహుల్‌కు ప్రకటించారు. రాహుల్ ఒలింపిక్స్‌లో పతకం గెలిస్తే గ్రూప్-1 ఉద్యోగమిస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా స్టువర్ట్‌పురంలో రూ.కోటితో వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ట్రైబల్ అసోసియేషన్ నిరసన

దళితుడు, పేద కుటుంబం నుంచి వచ్చిన రాగాల వెంకట్ రాహుల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని గిరిజన, దళిత సంఘాలు విమర్శించాయి. పీవీసింధుకు ఒలంపిక్ రజత పతకం సాధించినందుకు రూ. 3కోట్ల నగదు, 1000 గజాల ఇంటి స్థలం ఇచ్చారని, దళితుడైనందుకే రాహుల్‌కు అన్యాయం చేస్తున్నారని అసోసియేషన్ ఆరోపించింది.

హర్యానా భారీ నజరానా

కామన్ వెల్త్ విజేతలకు హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల భారీ నజరానా అందచేశారు. ఈ రాష్ట్రం 22 కామన్‌వెల్త్ పతకాలను గెలుచుకుంది. బంగారు పతకం సాధించిన విజేతలకు రూ. 1.50 కోట్లు, రజతానికి 75 కోట్లు, కాంస్యానికి రూ. 50 లక్షల చెక్కులను అందచేసిన ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రకటించారు. పతకాలు సాధించని వారికి రూ. 7.50 లక్షలను నేరుగా క్రీడాకారుల బ్యాంకు ఎకౌంట్లలో జమ చేయనున్నారు. క్రీడాకారులకు హర్యానా సివిల్, పోలీస్ సర్వీసులతోపాటు మిగతా ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రతిభ ఆధారంగా ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. రానున్న ఒలంపిక్స్‌లో పసిడిపతకం సాధించిన వారికి రూ. 6 కోట్లు, రజతానికి 4 కోట్లు, కాంస్యపతకం సాధిస్తే 2.5 కోట్లు నగదు పురస్కారం అందిస్తామని క్రీడాకారులను ఆయన ప్రోత్సహించారు.

– ఖాన్

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com